జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

మంగళవారం | 11-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 508 పేజీలు: 4 వెల : రూ.7



## ఢిల్లీలో ఉగ్రదాడి..



# సిక్కోల్‌లో హై అలెర్ట్

* జిల్లాలో విస్తృతంగా వాహనాలు తనిఖీ
* ఎక్కడికక్కడ నిఘా పెట్టిన పోలీసులు
* రద్దీ ప్రదేశాల్లో ప్రత్యేక పర్యవేక్షణ
* జిల్లావ్యాప్తంగా నాకాబందీ



**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 10 (వార్త):** ఢిల్లీలో పేలుడు ఘటన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాత్రి నాకా బందీ నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్స్, సబ్ డివిజన్లు, నగర, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన రహదారులు, రద్దీ ప్రదేశాల్లో, జంక్షన్లు, టోల్‌గేట్లు, బైపాస్ రోడ్లు, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు వాహనాలను ఆపి పత్రాలు, నంబర్ ప్లేట్లు, లైసెన్సులు పరిశీలించారు. లాడ్జిలు, బస్సు, రైల్వే స్టేషన్లలో కొత్త వ్యక్తుల వివరాలు సేకరించి, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నాకాబందీ చర్యలు చేపడుతున్నామన్నారు. అనుమానాస్పద వాహనాలు, ఆయుధాలు, మద్యం, గంజాయి, అక్రమ రవాణా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ప్రజలు పోలీసు తనిఖీలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే, వెంటనే డయల్ 112 ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్పీ మహేశ్వరరెడ్డి కోరారు.







# నోటీసు ఇచ్చినా.. తొలగించని ఆక్రమణ

* కాలువను సైతం కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి * రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు * అధికారులు నోటీసు పట్టించుకోని వైనం * కొందరు రెవెన్యూ సిబ్బందితో వ్యాపారి కుమ్మక్కు

**సంతబొమ్మాళి, నవంబరు 10 (వార్త):** పోతునాయుడుపేటలో ఆర్అండ్‌బి రోడ్డుకు ఆనుకుని ఉన్న 12 సెంట్లు ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకున్నారు. పంట పొలాలకు నీరు పారే కాలువను ఆక్రమించి మట్టి వేసి ఎత్తు చేశారు. దీనిపై రైతులు ఆందోళన వ్యక్తం చేసి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన రెవెన్యూ అధికారులు ఆక్రమణ వాస్తవమని తేల్చి సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారికి నోటీసులను అందజేశారు. నోటీసులు ఇచ్చి రెండు నెలలు కావస్తున్న ఆక్రమణలను తొలగించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న రెవెన్యూ సిబ్బంది రియల్ ఎస్టేట్ వ్యాపారితో కుమ్మక్కైపోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆక్రమించిన భూమి విలువ ప్రస్తుత మార్కెట్‌లో సుమారు 30 లక్షల వరకు ఉంటుంది. మూలపేట పోర్టు నిర్మాణం చేపట్టడంతో భూములు విలువ అమాంతంగా పెరగడంతో ప్రభుత్వ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడింది. దీనికి తోడు కొందరు క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు సపోర్ట్ ఇవ్వడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరింత బరితెగిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై తాహసిల్దార్ హేమసుందరరావును వివరణ అడుగగా ప్రభుత్వ భూమి ఆక్రమణ నిజమేనన్నారు. సంబంధిత రియల్



ఎస్టేట్ వ్యాపారికి నోటీసులు కూడా అందజేశామని తెలిపారు. ఆక్రమణలు తొలగించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ట్రాఫిక్ సీఐగా రామారావు

**శ్రీకాకుళం, నవంబర్ 10 (నేడు న్యూస్):** శ్రీకాకుళం ట్రాఫిక్ సీఐగా వానపల్లి రామారావు నియామకం అయ్యారు. ట్రాఫిక్ సీఐగా ఉన్న నాగరాజు వీఆర్‌పై వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో దిశ సీఐగా ఉన్న రామారావును ట్రాఫిక్ సీఐగా బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టీ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాకుళం మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా బి.నారిమణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళా భద్రత, మహిళలకు సంబంధించిన కేసుల పరిష్కారంలో బాధ్యతగా, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అలాగే శక్తి యాప్, నారీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళా భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు.



## ఆగి ఉన్న కారును ఢీకొన్న మరో కారు



**నరసన్నపేట, నవంబరు10 (వార్త):** ఆగి ఉన్న కారును వెనుక నుంచి వచ్చిన మరో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం కోమార్తి కూడలి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపాడుకు చెందిన కోరాడ వెంకటేష్ (21) మెకానిక్‌గా పని చేస్తున్నాడు. శ్రీకాకుళం నుంచి టెక్కలి వైపు వెళ్తున్న ఓ కారు ఇంజిన్ మరమ్మతుల కారణంగా కోమర్తి జాతీయ రహదారిపై ఆగిపోయింది. ఈ నేపథ్యంలో సమీపంలో ఉన్న ఇద్దరు మెకానిక్‌లకు సమాచారం అందించారు. కారు వద్దకు చేరుకున్న మెకానిక్‌లు రిపేర్ చేస్తున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# శంభో శంకర

* కిటకిటలాడిన శైవక్షేత్రాలు * ఆలయాల వద్ద పోలీసు బందోబస్తు

**శ్రీకాకుళం, నవంబరు10 (వార్త):** మూడవ కార్తీక సోమవారం సందర్భంగా జిల్లాలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు బారులు దీరారు. శ్రీముఖలింగం, రావివలస ఎండల మల్లికార్జున స్వామితో పాటు శ్రీకాకుళం నగరంలోని ఉమారుద్ర కోటేశ్వర స్వామి, కొన్నవీధిలోని భీమేశ్వర, ఉమా జఠలేశ్వర స్వామి తదితర ఆలయాలు హర నామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొన్నవీధిలోని భీమేశ్వరాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పూజలు చేశారు. భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఇక్కడి ఏర్పాట్లను ఎగ్జిక్యూటివ్ అధికారి మాధవి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంగ మహేష్, సభ్యులు పొన్నాడ సంజీవరావు, శ్రీరంగం మధు సూదనరావు, కర్రి సతీష్ రెడ్డి, ఊన్న ఉమాదేవి, తెన్నేటి వెంకటేష్ శర్మ, బి.అసిరమ్మ, సి హెచ్.రాజులు, ఆలయ అర్చకులు జి.చిన్నరామూర్తితో కలిసి పర్యవేక్షించారు. ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యూలైన్ల వద్ద పోలీసులు ఉంచి తోపులాట జరగకుండా చర్యలు చేపట్టారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జ్ఞానభారతి విద్యార్థుల విహారయాత్ర



**ఇచ్ఛాపురం, నవంబరు 10(వార్త):** జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సీఈవో సెక్రటరీ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో 3 నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు విహారయాత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఒడిస్సా గోపాల్ పూర్ సాగర తీరంలో ఉన్న బిజు పట్నాయక్ అడ్వెంచర్ పార్కు ను విద్యార్థులు విహార యాత్రలో భాగంగా సందర్శించారు. పాటల పోటీ క్రీడా పోటీలలో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఉపాధ్యాయులకు కూడా నాట్య పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులను సముద్రతీరానికి తీసుకువెళ్లి ఆహ్లాదాన్ని అందించారు. తర్వాత లైట్ హౌస్ ను విద్యార్థులు సందర్శించారు. ఈ విహారయాత్రలో కార్యనిర్వాహక ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి పండ, , మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు వేయండి



**పలాస, నవంబరు 10(వార్త):** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ ఎస్)కార్యక్రమంలో 10 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు వెల్లడించారు. వృద్ధాప్య పెన్షన్లు, బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు, కొత్తగా రోడ్ల మంజూరు వంటి పలు సమస్యలపై మొత్తం 10 దరఖాస్తులు రాగా అందులో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు కొరకు-7, పెన్షన్ లు కొరకు-2, కొత్తగా రోడ్డు మంజూరు కొరకు -1 దరఖాస్తులు అందినవని కమిషనర్ తెలియజేశారు. జాతీయ రహదారి నుంచి కోసంగిపురం, అడవి కొత్తూరు గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు లేక ప్రజలు ఆసుపత్రులకు వెళ్ళుటకు, ప్రయాణాలు చేయుటకు వీలు లేకుండా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జాతీయ రహదారి నుంచి పై గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు వేసి ప్రజల ఇబ్బందులను తొలగించమని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గతంలో టిడ్కో ఇండ్ల మంజూరు కొరకు ప్రజలు చెల్లించిన పైకం విషయంలో ఉన్న అనుమానాలపై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.

## సొంత స్థలం ఉంటే గృహాలు నిర్మించుకోవాలి



**పలాస, నవంబరు 10(వార్త):** సొంత స్థలం ఉంటే గృహాలు నిర్మించుకోవాలని సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ సిహెచ్ మల్లేశ్వరరావు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ఆవాస ప్లస్ పథకం ద్వారా నిర్మించుకోవాలని తెలిపారు. ఈ అవకాశం నవంబర్ నెల 30 వ తేదీ వరకు ఉందన్నారు. స్థలం ఉన్నట్టు ఎల్పీసీ, రిజిస్టర్ డాక్యుమెంటను, క్యాస్ట్, రాబడి ధ్రువపత్రం, బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్, పనిచేసే ఫోన్ నంబర్ తో మీ సచివాలయంలో పరిధిలో గల ఇంజనీరింగ్ అసిస్టెంట్ దగ్గరికి వెళ్ళి ఎప్ లో మీ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇది వారిలో ఎటువంటి హౌసింగ్ స్కీమ్ లో మీ పేరు నమోదు ఐ ఉండరాదన్నారు. పట్టణంలో కూడా ఈ అవకాశం ఉంది అర్హత కలిగి వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 9949256501ను సంప్రదించాలని తెలిపారు. పట్టణంలో కూడా సచివాలయంలో పరిధిలో గల ఏమిటిసెక్రేటరికి సంబంధిత ధృవీకరణ పత్రాలు అందించాలని తెలిపారు. మీ పరిధిలో గల హౌసింగ్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీరు కూడా కలసి దరఖాస్తులు అందించాలని తెలియజేశారు.

## డిగ్రీ విద్యార్థుల శ్రమదానం



**ఇచ్ఛాపురం, నవంబరు 10(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు తేలుకుంచి లో శ్రమదానం చేశారు.ప్రత్యేక శిబిరాన్నీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు ప్రారంబించారు.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామం ని క్లీన్ చేసారు. శివాలయం మరియు అమ్మవారి గుడి ప్రాంగణం నీ పారిశుధ్యం చేసారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు, పురప్రజలు పాల్గోని విద్యార్దులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దుర్యోధన, లోకేష్ రాధ, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## బీల ఉద్యమకారిణి రోహిణమ్మ మృతి

### - బీసీ సంఘాల నేతలు పరామర్శ



**సోంపేట, నవంబరు 10(వార్త):** సోంపేటలో థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన బీల పోరాటంలో చురుకైన పాత్ర పోషించిన గొల్లగండి గ్రామానికి చెందిన మహిళ ఈరోతు రోహిణమ్మ సోమవారం మృతి చెందారు. గొల్ల గండి అలాగే చుట్టుపక్కల గ్రామాల మహిళలను పోరాటానికి సిద్ధం చేయడంలో రోహిణి అమ్మ ఎంతగానో అప్పట్లో కృషి చేశారు. సంబంధిత ఉద్యమంలో పాల్గొన్నందుకు ఈమెపై కూడా పోలీసులు కేసులు పెట్టారు. ఉద్యమకారులపై ఇప్పటివరకు ఐదు కేసులు రద్దుకాగా ఇంకా 723 మంది బేల ఉద్యమం కేసుల్లో నలిగిపోతున్నారు. వారిలో రోహిణి అమ్మ ఒకరు. అప్పటి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన పర్యావరణ పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీ రావు మరి కొంతమంది నాయకులు కలిసి సోమవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## టీడీపీ హయాంలో ఫీజుల మోత..విద్యార్థులకు వాత

### -మళ్లీ ఫీజు బకాయిల పర్వం మొదలు

### - వైకాపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి




**ఎల్ఎన్ పేట, నవంబరు 10(వార్త):** తెలుగుదేశం పాలనలో ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం అతీగతీ లేకుండా పోయి, పేద విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రవేశపెట్టిన దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. ఆశయాలకు టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. కూటమి పాలనలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు భారీగా పేరుకుపోయాయన్నారు. దీంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి, సకాలంలో ఫీజులు చెల్లించక పోవడంతో ఎందరో పేద విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో 'జగనన్న విద్యా దీవెన', 'జగనన్న వసతి దీవెన' పథకాలు ద్వారా ప్రతీ పేద విద్యార్థి చదువులలో పురోగతి సాధించారన్నారు. పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రతి త్రైమాసికానికి క్రమం తప్పకుండా, ఎలాంటి బకాయిలు లేకుండా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తూ, పేద విద్యార్థులకు నాణ్య మైన ఉన్నత విద్య అందించేందుకు జగనన్న ప్రభుత్వం భరోసా కల్పించింది. చదువుల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదనే లక్ష్యంతో, వైఎస్సార్సీపీ ప్రభుత్వం విద్యారంగంపై వేల కోట్ల రూపాయల మూలధన పెట్టుబడి పెట్టిందని, జగనన్న విద్యారంగానికి ప్రాధాన్యతతో పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా లభించిందని గుర్తు చేశారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నాయకులు

### - ఎమ్మెల్యే అశోక్, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ



**పలాస, నవంబరు 10(వార్త):** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూల స్థంభాలని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాలం అశోక్ లు అన్నారు. సోమవారం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే, విప్ బెందాలం అశోక్ క్యాంప్ కార్యాలయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా ఆయన ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బెందాలం అశోక్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని, అందుకు గ్రామస్థాయి నుండి కార్యకర్తలు పార్టీ పటిష్ఠతకు మరింత కృషి చేయాలని కోరారు. పార్టీ సంస్థ గత ఎన్నికల్లో యువతకు మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పిస్తూ, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి పదవికి పార్టీకోసం మీరు చేసే సేవలే కొలమానం అని తెలిపారు. ప్రతి పదవి కూడా ప్రజల అభిప్రాయాన్ని తీసుకుని ఇవ్వడం జరుగుతుందని, సిఫార్సు లకు తావు లేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో గ్రామ, మండల, వార్డ్ స్థాయి కమిటీలు పూర్తి చేయాల్సిన బాధ్యత మీనని కమిటీలు పూర్తి చేసుకుని ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారానికి సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

## ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం




**పలాస, నవంబరు 10(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం కార్యక్రమం వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విద్యార్థులు, ఇతర గ్రూపులకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కామర్స్ విభాగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పట్నాయక్, కామర్స్ విభాగాధిపతి పి.వెంకటరమణ మాట్లాడుతూ అకౌంటింగ్ ద్వారా సంస్థలు తమ ఆదాయం, వ్యయాలు, లాభనష్టాలు వంటి మౌలిక మితులను ఖచ్చితంగా తెలుసుకోవచ్చు అన్నారు. నిర్వహణ వ్యక్తులు, పెట్టుబడిదారులు, మరియు ఇతర వాటాదారులకు వాస్తవిక ఆర్థిక సమాచారం అందుతుందాని, దీనివల్ల సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవచ్చు చెప్పారు.చట్టపరమైన, పన్నుల, మరియు ఇతర నిబంధనలకు అనుగుణంగా అన్ని లావాదేవీలు గుర్తించబడతాయని, ఇది సమ్మతి రీత్యా అవసరమని అన్నారు. సంస్థలో ఆర్థిక పారదర్శకత మరియు జవాబుదారీతనం పెరుగుతుంది. విద్యార్థుల ఉద్దేశించి అకౌంటింగ్ ప్రాముఖ్యత, ఆవశ్యకతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు జి.శంకరరావు, బి.హేమరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీవి ముమ్మాటికీ అరాచకాలే

### -ఆకృత్యాలకు అడ్డుకట్ట వేయాల్సిందే

### -మంత్రిగా తన అధికారాన్ని అప్పలరాజు దుర్వినియోగం చేశారు

### -పోలీసులపై ఒత్తిళ్లు తెచ్చి 2021లో ఆ కేసు రిఫర్

### -ఈ విషయమై న్యాయస్థానంలో పోరాటం

### -టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల



**పలాస, నవంబరు 10(వార్త):** గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోనూ, ఇటు పలాస నియోజకవర్గం సోషల్ మీడియా చేసినటువంటి అరాచకాలు అంతా ఇంతా కదని, ముఖ్యంగా ఆ సమయంలో మంత్రిగా వ్యవహరించిన అప్పలరాజు అండతో పెట్రేగిపోయారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్‌రావు అసహనం వ్యక్తం చేశారు. 2021లో ఈ అంశమై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆ కేసు విచారణలో భాగంగా సోమవారం స్థానిక సివిల్‌జడ్జి కోర్టులో హాజరై మీడియాతో పలు అంశాలను వెల్లడించారు. సోషల్‌మీడియా పేరిట కొంతమందిని అప్పలరాజు పెంచిపోషించారని, వారిచే అరాచకాలు చేయించారని మరోమారు ఆరోపించారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ప్రజల పక్షాన పోరాటం చేస్తే ఆమె పైన, దివంగత స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న, ఈ ప్రాంతం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవ చేసిన గౌతు శ్యామసుందర శివాజీలను టార్గెట్ చేస్తూ అత్యంత జుగుప్సాకరంగా సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు పెట్టారని గుర్తుచేశారు. ఓ మహిళ అని కూడా చూడకుండా గౌతు శిరీషపై అసభ్యకరంగా అశ్లీల పదజాలాన్ని వినియోగించడాన్ని తప్పుపడుతూ ఓ బాధ్యత కలిగిన పౌరునిగా ఈ తరహా దుశ్చర్యలకు అడ్డుకట్ట వేయాలని తాను బలంగా కోరుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పలుమార్లు మీడియా సమావేశాలను ఏర్పాటు చేసి హితవు పలికినప్పటికీ వారి పంథా మారలేదన్నారు. దీంతో 2021 ఆగస్టులో కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా పుక్కళ్ల లక్ష్మణ్‌తో పాటు మరి కొంతమంది ఈ తరహా దుశ్చర్యలకు పాల్పడినట్లు చెప్పారు. అప్పట్లో మంత్రిగా తన అధికారాన్ని అప్పలరాజు ఉపయోగించి పోలీసులకు ఒత్తిళ్లకు గురిచేశారని ఆరోపించారు. ఈ క్రమంలో ఆ కేసును రిఫర్ చేశారని చెప్పారు. తప్పు చేసినవాడు ఎంతటివాడైనా శిక్షకు గురవ్వాల్సిందేనని, ఇదే తన అభిమతమని పేర్కొన్నారు. చట్టంపైన, ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం కలిగిన వ్యక్తిగా న్యాయస్థానాలపై నమ్మకమున్న వ్యక్తిగా తన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. పలాస కోర్టు నుంచి తనకు సమన్లు అందాయని, తాను 2021లో వైసీపీ సోషల్‌మీడియా వ్యక్తులపై పెట్టిన కేసును పోలీసులు రిఫర్ చేశారని, ఇందులో కొనసాగుతారా లేదా విరమించుకుంటారా అని కోర్టు ప్రశ్నించినట్లు చెప్పారు. ఇటువంటి అరాచకాన్ని నియంత్రించాల్సిన ఆవశ్యకత ఉందని, తాను కొనసాగుతానని జడ్జి ఎదుట స్పష్టంచేసినట్లు వెల్లడించారు. వచ్చే నెల రెండో తేదీన ప్రొటెస్టేషన్ చేస్తూ పిటిషన్ వేయనున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరపున తమ అధినాయకత్వం ఎంతో హుందాగా సోషల్‌మీడియాను నడిపించారన్నారు. అందుకు విరుద్ధంగా అప్పలరాజు తన ఇష్టారీతిన సోషల్‌మీడియాను నడిపి వైరిపక్షాల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు పన్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ తరహా ఆకృత్యాలను నియంత్రించాల్సిన బాధ్యత ఉందని, ఖచ్చితంగా భవిష్యత్తులో నియంత్రించాల్సిన ఆవశ్యకత ఉందనే ఉద్దేశంతోనే ఈ కేసులో తాను కొనసాగుతానని పీరికట్ల స్పష్టం చేశారు.

### రాష్ట్ర కళింగ వైశ్య బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా

## టంకాల రవిశంకర్ గుప్తా



**పలాస, నవంబరు 10(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా టంకాల రవిశంకర్ గుప్త నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర కళింగ వైశ్య బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా టంకాల రవిశంకర గుప్తా మాట్లాడుతూ తనను గుర్తించి టిడిపి పార్టీకి హృదయపూర్వక ధన్యవాదాలు అని, తనకు నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించారని, హృదయపూర్వక అభినందనలు అని పేరుపేరునా చెప్పారు. పార్టీ అభివృద్ధికి తన సాయి శక్తుల కూచేస్తానని తెలిపారు. కళింగ వైశ్యల అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తామని వెల్లడించారు. ఇందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, టిడిపి నాయకులు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. పదవి రావడంతో అభినందనలు తెలిపారు.

### శ్రీముఖలింగేశ్వరుని ఆలయ ప్రాంగణంలో

## ఉచిత వైద్య శిబిరం



**జలుమూరు, నవంబరు 10(వార్త):** జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ప్రసన్న లక్ష్మి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న సందర్భంగా ఆరోగ్య పరమైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం భేష్

### కరవంజ ఆదర్శ పాఠశాల సిబ్బందిని ప్రశంసించిన ఎంఈవో మాధవరావు

**జలుమూరు, నవంబరు 10(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం పలు ప్రాంతాల్లో భేష్ గా ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం కరవంజి ఏపీ మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. 500 మంది విద్యార్థులు ఒకే సమయంలో క్రమశిక్షణతో కూర్చొని దుర్వినియోగం కాకుండా భోజనం చేయడం ఆనందం అన్నారు. అధ్యాపకుల శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఇటువంటి కార్యక్రమం జరగడం విశేషం.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# గురుకుల విద్యార్థికి పాముకాటు

-సోంపేట సీహెచ్‌సీలో చికిత్స

- విద్యార్థి క్షేమం

**కంచిలి, నవంబరు 10(వార్త):** కంచిలిలో గల డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం సాయంత్రం ఓ విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే స్పందించి సోంపేటలో గల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతూ సదరు విద్యార్థి క్షేమంగా ఉన్నాడు. వివరాల్లోకి వెళితే సాయంత్రం భోజనాల సమయంలో హాస్టల్ గది నుంచి భోజనశాలకు వెళుతున్న ఏడవ తరగతి విద్యార్థి లిమా సంజయ్ కి ఏదో కుట్టినట్టు అయింది.

ఈ విషయాన్ని వెంటనే అక్కడున్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్యార్థి తెలియజేయడంతో వారు వెంటనే సోంపేట ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు సిబ్బంది పరిశీలించి కాలుపై రెండు చిన్న గాట్లు ఉండడంతో పాముకాటుగా నిర్ధారించి చికిత్స అందిస్తున్నారు. రాత్రి 9:30 సమయానికి బాధిత విద్యార్థి క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాదం లేదని వార్త ప్రతినిధికి తెలిపారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో భావి తరాలకు అంధకారమే

-కోటి సంతకాలు కూటమికి కనువిప్పు కావాలి

-ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయండి

-చినంచల 'రచ్చబండ'లో ప్రజలకు

## మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపు



**పలాస, నవంబరు 10(వార్త):** రాష్ట్ర పూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వమే పూర్తి చేసి నిర్వహించాలని కోరుతూ పీపీపీకి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణతో ప్రభుత్వానికి కనువిప్పు తీసుకురావాలని రాష్ట్ర మాజీ మంత్రి, వైయస్సార్సీపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. పలాస మండలం చినంచల వైఎస్ఆర్సీపి జిల్లా అధికార ప్రతినిధి, స్థానిక ఎంపీటీసీ బమ్మిడి దుర్యోధనరావు అధ్యక్షతన కోటి సంతకాల సేకరణలో భాగంగా వైయస్సార్సీపి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ అప్పలరాజు విశేషంగా తరలివచ్చిన ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సంపద సృష్టించడం అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడమా? ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో సంపద సృష్టిస్తా... పేదలకు పంచుతా... అని ఊక దంపుడు ప్రసంగాలు ఇచ్చిన చంద్రబాబు ఆ సంపద సృష్టి ఎలా సంపదఉంటుందో గత సీఎం వైఎస్ జగన్మోహన్. రెడ్డిని చూసి నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వ రంగంలో ఆస్తులను అభివృద్ధిపరిచి, వాటి ద్వారా పెంచవలసింది పోయి, వెలకోట్ల ప్రభుత్వ సంపద ప్రైవేట్ వ్యక్తులకు దోచి పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు, ధనికుల మధ్య ఆర్థిక అసమానతలు తొలగించడంలో బదేళ్ల వైయస్ జగన్ పాలన ప్రశంసనీయమన్నారు. పేదల కోసం జగన్ నిర్మించిన 17 వైద్య కళాశాలలను సంపన్నులకు కట్టబెట్టి, వేద విద్యార్థులకు తీరని ద్రోహం కూటమి ప్రభుత్వం చేస్తుందని డాక్టర్ అప్పలరాజు ఆరోపించారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పార్టీలకు అతీకంగా స్వచ్ఛందంగా అందరూ ముందుకు హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేట్ వ్యక్తులు చేతిలోకి వెళ్తే విద్యార్థులకు వైద్య విద్య తోపాటు సామాన్య ప్రజలు వైద్యాన్ని కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాలేజీలను దక్కించుకున్న ప్రైవేట్ వ్యక్తులు తాము పెట్టిన పెట్టుబడి పొంచేందుకు వైద్యవిద్య ఆరోగ్యాన్ని వ్యాపారం చేసి దోచుకుంటారని అన్నారు. 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు తన పాలనలో ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కళాశాల నైనా తెచ్చారా అని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ఏడు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మూడు మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని తెలిపారు. ఆ తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. అందులో ఏడు కాలేజీలు నిర్మాణం పూర్తి చేశారని, మిగిలిన పది కాలేజీల నిర్మాణం వివిధ దశల్లో ఉందన్నారు. సుమారు 3000 కోట్లు ఖర్చు చేస్తే ఈ కాలేజీలను నిర్మించవచ్చు అన్నారు. సీఎం చంద్రబాబు పేదలకు మేలు చేసే ఏ పనిని చేయడని, కార్పొరేట్ వ్యక్తుల ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. (ప్రైవేటీకరణతో భవిష్యత్ తరాల విద్యార్థులకు అన్యాయం చేసిన వారపుతామని చంద్రబాబు గుర్తించకుండా, పీపీపీ విధానాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టడం చాలా అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కడమే కాక, ప్రజా సమస్యలు విస్మరించి, పరిపాలన గాలికి వదిలేని వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో పాటు వివిధ వర్గాల ప్రజలపై రాజ్యాంగం అమలు చేయడమే ఎజెండాగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతు సమస్యలను పూర్తిగా కూటమి ప్రభుత్వం విస్మరించిందని, కనీసం ఖరీఫ్ సీజన్లో కూడా యూరియా ఎరువు కూడా అందించలేని, దుస్థితిలో పాలకులు ఉన్నారని, రైతులు యూరియా కోసం వీధుల్లోకి రావాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థులకు ఇంకా ఫీజు రీయంబర్స్మెంట్ లేకపోవడంతో వారి తల్లిదండ్రులు ఫీజులు కోసం అప్పులు చేస్తూ, నాన్న అగచాట్లు పడుతున్నారని, ప్రజలపై విద్యుత్ ఛార్జీల పేరిట పెద్ద మొత్తంలో బారాలు వేశారని గుర్తు చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని, ప్రజల పక్షాన ప్రభుత్వ వైఫల్యం పై నిలదీసి ప్రశ్నిస్తే వైయస్సార్సీపి నేతలు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టుకున్న ప్రజలు వైయస్సార్సీపిని ఆదరిస్తున్నంతకాలం రాజీలేని పోరాటం కొనసాగిస్తామన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజా ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ నెల 12న జరగనున్న నిరసన ర్యాలీకి ప్రతి ఒక్కరూ తరలివచ్చి జయప్రదం చేయాలని డాక్టర్ అప్పలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ భాగంగా స్థానిక ప్రజానీకాన్ని భాగస్వామ్యం చేస్తూ సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు కంచరాన భాస్కరరావు, బడగల బాలయ్య, ముకుంద, తలగాన శ్రీరాములు, చింతాడ మాధవరావు, దువ్వాడ రవి, పొట్నూరు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## సారవకోట శివాలయంలో ప్రత్యేక భజన



**సారవకోట, నవంబరు 10(వార్త):** సారవకోటలో చరిత్ర కలిగిన శ్రీ ఉమాతలోకేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అదే గ్రామానికి చెందిన హనుమాన్ భక్త భజన బృందం వారు ప్రత్యేక భక్తి గేయాలు ఆలపించారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హనుమాన్ కమిటీ సభ్యులు వాన ఎర్రయ్య స్వామి తెలిపారు ఆలయానికి వచ్చిన పలువురు భక్తులుని ఆకట్టుకున్నాయి.

## నరసన్నపేటలో ఆక్రమణలను అడ్డుకోండి

-కలెక్టర్‌ను కోరిన ఎంపీపీ ఆరంగి మురళీధర్



**నరసన్నపేట, నవంబరు 10(వార్త):** నరసన్నపేటలో ఆక్రమణలు కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకోవాలని ఎంపీపీ ఆరంగి మురళీధర్ కోరారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజా వేదికలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ కు వినతి పత్రం అందజేశారు. నివాస అనుమతులు తీసుకొని వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీనిపై పంచాయతీ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు.

## సూర్య ప్రకాశరావు సేవలు మరువలేనివి



**ఇచ్ఛాపురం, నవంబరు 10(వార్త):** జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకులలో ఒకరైన కాపల సూర్య ప్రకాశరావు రెండు రోజుల కిందట మృతిచెందగా పాఠశాలలో జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సీఈవో సెక్రటరీ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ముందుగా సూర్యప్రకాశరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్టాంప్ వెండర్ గా సూపరిచితులు. కార్యక్రమంలో ట్రస్టీ రమణ మూర్తి,ప్రిన్సిపాల్ ఐ.బి పండ, , మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విచారణకు మాజీ మంత్రి సీదిరి గైర్హాజర్

**పలాస, నవంబరు 10(వార్త):** కాశీ బుగ్గ పోలీస్ స్టేషన్ లో హాజరుకావాలని సోమవారం విచారణకు రమ్మని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు నోటీసులు అందజేశారు. అప్పలరాజుకు ఆయన ఇంట్లో ఆదివారం నోటీసులు పోలీసులు అందజేశారు. విచారణకు సోమవారం రాలేనంటూ అనుచరులతో అప్పలరాజు లేఖ పంపివేశారు. లేఖలో ఎటువంటి వివరాలు కోర్టు, పని వివరాలు లేకపోవడంతో కాశీ బుగ్గ సిఐ సూర్యనారాయణ తిరస్కరించారు. ఆ లేఖలో ఇటువంటి వివరాలు తెలప లేదని, కోర్టు పనుంటే ఏ కోర్టు, ఏం పని, ఎందుకోసమో వివరాలు తెలియజేయ వలసింది ఉంటుందని సీఐ పి. సూర్యనారాయణ తెలిపారు .

## బాధిత కుటుంబానికి బ్రాహ్మణ సంఘము చేయూత

**పలాస, నవంబరు 10(వార్త):** పలాస మండలము లక్ష్మీపురము గ్రామములో అర్చకుడిగా పనిచేస్తున్న దేవరాజు పండా అనారోగ్యముతో బాధ పడుతున్నందున సోమవారము జై జగన్నాధ బ్రాహ్మణ సంఘము ఆధ్వర్యములో స్థానిక లోకనాథే శ్వర ఆలయములో అయనకు వైద్యఖర్చుల నిమిత్తము 5000 నగదును ఆయనకు అందజేశారు. బాధిత కుటుంబానికి కొంత మేర సహకారము అందజేశామని, భవిష్యత్తులో అవసరమైతే ఆదుకుంటామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై జగన్నాధం బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు చంద్ర శేఖర్ త్యడీ, కార్యదర్శి బాబురావు పండా, సభ్యులు రాఘవ, శ్రీను బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా కోటి సంతకాల సేకరణ



**కంచిలి, నవంబరు 10(వార్త):** కంచిలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సహకరిస్తున్న కోటి సంతకాలు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని కంచిలి, తలపంపర, కొన్నాయి పుట్టుగా, మండపల్లి, నువగడ తదితర గ్రామాలలో ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, ఇప్పిలి కృష్ణారావు, వజ్జ మృత్యుంజయం తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ కూడా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలో ప్రారంభించిన మెడికల్ కాలేజీల నిర్వీర్యానికి కుట్ర పండుతుందని విజయ పేర్కొన్నారు. ఇటువంటి కుతంత్రాలను ఛేదించాల్సిన బాధ్యత ప్రజల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని అన్నారు. గ్రామాల్లో ప్రజలు కూడా ఇ %శీ%దుకు సహకరిస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తలగాని తిరుపతి, గుమ్మడి రామదాసు, మద్దు వెంకటరావు, పలికల జయరాం, అభి యాదవ్, బెందాళం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

-పూజలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు

**పలాస, నవంబరు 10(వార్త):** స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప... స్వామి శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మండలంలోని బ్రాహ్మంతర్ల అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం మారుమోగింది. స్థానిక గ్రామపంచాయతీ సమీపంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వామి బడే షణ్ముఖరావు, పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పైల చిట్టిబాబుతోపాటు అనేకమంది అయ్యప్ప స్వామి భక్తులు నేతృత్వంలో మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో బ్రాహ్మణతర్ల మార్మోగింది. ఈ కార్యక్రమంలో విచ్చేసిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర నాయకులు , మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష అందరికీ మోక్షదాయకమన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఒకటేనని, ప్రతి దీక్ష పరునిలో అయ్యప్ప స్వామి కొలువై ఉన్నాడని, దీక్షాకాలంలోనే కాకుండా ఆ సుగుణాలను జీవితాంతం పాటించాలని ఆయన ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి దీక్ష పరుల లో దైవంపై ఏకాగ్రతతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. దీక్షలోనే కఠిన నియమాల్లో కొన్ని అయినా జీవితంలో పాటిస్తే ఆరోగ్యం, ఆనందం రెండు లభిస్తాయి అన్నారు. యువత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయడం మంచి పరిణామన్నారు. అన్నదానం చేయడం కన్నా పుణ్యకార్యం మరేదీ లేదని, ఆకలి గొన్నవాడికి అతిథిగా భావించి అన్నదానం చేస్తే పుణ్యమని ఋగ్వేదం చెబుతుందన్నారు. అన్నదానానికి ఆధ్యాత్మిక అనుబంధం ఉందని, అన్నమే బ్రహ్మగా, పరబ్రహ్మగా, ప్రాణంగా, జీవన విధానానికి ఇంధనం గా కృష్ణ యజుర్వేదం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 6000 మంది అన్నదాన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మహా పడిపూజ మహోత్సవంలో వైయస్ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, వైఎస్ఆర్సిపి పలాస పట్టణ అధ్యక్షులు శిస్టు గోపి, వైసీపీ నేతలు దువ్వాడ రవి, చింతాడ మాధవరావు, దంతం వైకుంఠరావు, కళింగ వైశ్య సంఘం ప్రతినిధి నరేష్, జి. మోహన్ రావు, హరికృష్ణ, తలగాన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. .



# వైభవంగా శివాలయ పునర్నిర్మాణ క్రతువు





**సోంపేట, నవంబరు 10(వార్త):** జింకిభద్ర గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆగ్రామం శివనామ స్మరణతో మారుమోగింది. పరమ పవిత్రమైన కార్తీక మాసం లో మూడవ సోమవారం విశేష పూజలతో శివాలయం పునర్నిర్మాణ క్రతువును వైభవంగా నిర్వహించారు. రుత్వికుల మంత్రోచ్చారణలు.... వేద పండితుల ప్రత్యేక పూజలునడుమ సోంపేట మండలం జింకిభద్ర గ్రామంలో శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. రాజమండ్రి నుంచి తీసుకువచ్చిన శంఖానికి ప్రత్యేక అభిషేకాలు జరిపించారు. ప్రతి ఇంటి నుంచి తీసుకువచ్చిన పంచామృతంతో స్వామివారికి అభిషేకాలు జరిపించారు. అనంతరం బాలలయం నుండి శంఖాన్ని స్వామివారి ఆలయ నిర్మాణ ప్రాంగణానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వేద పండితుల ఆధ్వర్యంలో దంపతులతో విశేష పూజలు నిర్వహించి హోమం జరిపించారు. గ్రామం సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని రుత్వికులు ఆశీర్వచనాలు అందించారు. పూజ కార్యక్రమం ముగిసిన తరువాత గర్భగుడి నిర్మాణం తలపెట్టిన ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాధు పుంగవులచే శంఖాన్ని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు నవరత్నాలు, పంచలోహాలతో పాటు నవధాన్యాలతో శంఖాన్ని పూజించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ




**ఎల్ఎన్ పేట, నవంబరు 10(వార్త):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎల్ ఎన్ పేట మండలం, కుసుమలపాడు, శ్యామలాపురం ఆర్అండ్ఆర్ పాడలి గ్రామాల్లో సర్పంచ్‌లు జి. యోగేశ్వరరావు, బలగ లక్ష్మి, గోవిందరావు ఆధ్వర్యంలో కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య, పేద, మధ్య తరగతి వర్గాలు వైద్య విద్యను చదువుకునే వీలుగా వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని అన్నారు. వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. కార్యక్రమంలో బుక్క చంద్రారావు, బాణాల దాలిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రిటైర్డు హెూంగార్డుకు ఆర్ధిక చేయూత



**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** ఇటీవల రిటైర్మెంట్ పొందిన హెూంగార్డు జి.తిరుపతిరావునకు సహచర హెూంగార్డులు స్వతహాగా ముందుకు వచ్చి తమ ఒక్కరోజు గౌరవ వేతనం సమకూర్చి సేకరించిన 4.11 లక్షల రూపా యల నగదు చెక్కును సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహే శ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సహచర పోలీసు సిబ్బంది చూపిన ఈ సహకారం ప్రశంసనీయమన్నారు. పోలీసు కుటుంబం ఎప్పుడూ ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి గోపినాథ్, ఆర్ఎస్ఐ వెంకట రమణ పాల్గొన్నారు.



### అర్జీలు పరిష్కారానికి
## సత్వర చర్యలు తీసుకోవాలి

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** అర్జీలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు అర్జీలు పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 102 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, జి. జయదేవి, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ లు ఉన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 53 అర్జీల స్వీకరణ



జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమం నిర్వహించారు. 53 మంది అర్జీలను ఎస్పీకి అందజేశారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విని సంబంధిత పోలీసు అధికారులకు ఆయా ఫిర్యాదులు పరిష్కారంపై ఫోన్ ద్వారా దిశానిర్దేశాలు ఇచ్చి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కుటుంబ, ఆస్తి, వ్యక్తిగత, మోసపూరితమైన వంటి వివిధ అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి.

### బిల్లుల చెల్లింపు, భూసేకరణ..
# సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

*** వంశధార ప్రాజెక్ట్ సమీక్షలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం**

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** వంశధార ప్రాజెక్ట్ పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని, పెండింగ్‌లో ఉన్న పనులను, రైతులకు సంబంధించిన భూసేకరణ సమస్యలను తక్షణమే, ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. వంశధార ప్రాజెక్ట్ పురోగతిపై సోమవారం కలెక్టరేట్‌లో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన, ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక ప్యాకేజీల క్రింద పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.18.09 కోట్ల విలువైన బిల్లుల చెల్లింపును వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాకేజీ 87 (రూ.8.06 కోట్లు), ప్యాకేజీ 88 (రూ.3.16 కోట్లు) కింద బిల్లులను రెండు వారాలలోగా అప్‌లోడ్ చేసి, చెల్లింపుల ప్రక్రియ పూర్తి చేయాలని ఎస్డీసీ, వంశధారను ఆదేశించారు. హెచ్.ఎల్.సి కింద ఉన్న రూ.6.87 కోట్ల బిల్లులను కూడా వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. నాగావళి ఫ్లడ్ బ్యాంక్ ప్యాకేజీ-2 కు సంబంధించిన రూ.1.38 కోట్ల బిల్లుల చెల్లింపు ప్రక్రియ పురోగతిలో ఉందని అధికారులు భూసేకరణ విషయంలో రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. బూర్జ మండలం తోటవాడ గ్రామం వద్ద 5.84 ఎకరాల భూసేకరణ పెండింగ్‌లో ఉండగా, రైతులు అలైన్‌మెంట్ మార్పుపై వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నలంకెం గ్రామంలోని 7.02 ఎకరాల ఎండోమెంట్ (దేవదాయ) భూమిని అప్పగించడంలో జాప్యంపై కలెక్టర్ ఆరా తీశారు. కోర్టు ఇచ్చిన 60:40 చెల్లింపు ఉత్తర్వుల అమలుకు ఉన్న అడ్డంకులను అడిగి తెలుసుకున్నారు. దేవాదాయ భూమి లీజు చెల్లింపులకు సంబంధించి 22 మంది రైతుల వివరాలను తక్షణమే అందించాలని ఆదేశించారు. హిరమండలం లిఫ్ట్ ఇరిగేషన్ కోసం పంపులు, మోటార్ల బిగింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్ట్ ఆధునికీకరణ, నిర్మాణ పనులపై సమీక్షిస్తూ ఎల్.ఎం.సి. ఆధునికీకరణ కోసం బడ్జెట్ అంచనాలు ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. వంశధార ఆర్ఎంసీకి సంబం ధించి తక్షణమే కొత్త కాంట్రాక్టర్‌ను నియమించాలని వంశధార ఎస్.ఇని ఆదేశించారు. ఆమదాలవలస వద్ద ఉన్న వయాడక్ట్ బ్రిడ్జి కుడి వైపు మరమ్మ తులకు సంబంధించి తనిఖీ అధికారి రిమార్క్‌పై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాగావళి



కరకట్టల ప్యాకేజీ 2 కోసం ఎచ్చెర్ల, ఆమదాలవలస, పొందూరు ప్రాంతాల్లో 45 ఎకరాల భూసేకరణ పెండింగ్‌లో ఉందని, అలాగే తీర ప్రాంత కోత నివారణకు సేక రించిన 127 ఎకరాల భూమికి చెల్లింపులు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఈ అంశాలపై చర్యల నివేదికను రెండు వారాల తర్వాత నిర్వహించే సమీక్షకు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. జయదేవి, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, జలవనరుల శాఖ ఎస్.ఈ. పొన్నాడ సుధాకరరావు, వంశధార ఎస్ఈ గురుగుబిల్లి రామచంద్రరావు, ఈ.ఈ.లు ఎం.ఏ. సీతారాం నాయుడు, బోర రవీంద్ర, మురళి మోహన్, శేఖర్, వెంకట రమణ పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పుల ప్రక్రియకు..
# ఈసీఐ మార్గదర్శకాలే ప్రామాణికం

*** జిల్లాలో కొత్తగా 105 కేంద్రాల ప్రతిపాదన * కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**
*** రాజకీయ పార్టీలు, అధికారులతో సమీక్ష**

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** జిల్లాలోని పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పుల ప్రక్రియ పనులు తప్పనిసరిగా భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) నిర్దేశించిన మార్గ దర్శకాల ప్రకారమే జరగాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ ప్రక్రియ ఓటర్లకు మెరుగైన సౌకర్యాన్ని అందించే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా



జిల్లాలో కొత్తగా 105 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతి పాదిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 2,358 కేంద్రాలకు అదనంగా ఈ కొత్త ప్రతిపాదనలు ఆమోదం పొందితే, మొత్తం కేంద్రాల సంఖ్య 2,463కు చేరుకుంటుందన్నారు. గతంలో తాత్కాలికంగా ఉన్న సహా యక పోలింగ్ కేంద్రాలను శాశ్వత కేంద్రాలుగా మార్చడంలో భాగంగా ఈ ప్రతిపాదనలు తయారుచేసినట్లు ఆయన వివరించారు. ఈ మార్పులు, చేర్పుల ప్రక్రియలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 1200, పట్టణ ప్రాంతాల్లో 1400 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలలో రద్దీని తగ్గించడానికి కొత్త కేంద్రాలను ఏర్పాటు అవసరాన్ని చెప్పారు. పోలింగ్ కేంద్రా నికి చేరుకోవడానికి ఓటర్లు 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నడవకూడదని, నదులు, కాలువలు, లోయలు, కొండలు వంటి భౌగోళిక అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ, సెమీ ప్రభుత్వ భవనాల్లో మాత్రమే ఉండాలని, పోలింగ్ కేంద్రం మొదటి అంతస్తులో లేదా అంతకంటే ఎత్తులో ఉండరాదని వివరిం చారు. మైనారిటీలు, ఎస్సీ/ఎస్టీల వంటి బలహీన వర్గాలు నివ సించే ప్రాంతాలలో, వారు భయం లేకుండా ఓటు వేయడా నికి వీలుగా, ఓటర్ల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొత్త కేంద్రా లను ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో తనిఖీ అధికారి ప్రత్యేక నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. **నియోజకవర్గాల వారీగా కొత్త కేంద్రాల ప్రతిపాదన..**

ప్రతిపాదిత 105 కొత్త పోలింగ్ కేంద్రాలలో శ్రీకాకుళం నియోజకవర్గంలో అత్యధికంగా 45 కేంద్రాలు, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 20 కేంద్రాలు, పలాస 18, ఆమదాల వలస 11, ఎచ్చెర్ల 7, టెక్కలిలో 4 కొత్తగా పోలింగ్ కేం ద్రాలు ప్రతిపాదించామని, నరసన్నపేట, పాతపట్నంలలో పోలింగ్ కేంద్రాలు పాతవే కొనసాగుతాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ మార్పులు, చేర్పుల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, ఈసీఐ ఆమోదం అనంతరం ప్రకటిం చడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. సమావేశంలో ఎస్డీసీలు జయదేవి, పద్మావతి, ఆయా పార్టీల ప్రతినిధులు కలమట వెంకట రమణ, పీఎంజే బాబు, మాదారపు వెంకటేష్, కెవిఎల్ఎస్ ఈశ్వరి, రౌతు శంకరరావు, సురేష్ సింగ్ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్‌ను నియమించారు. సోమవారం విజయవాడలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడ రేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గోంట్ల మోహన్ రావులు ఈ నియామక పత్రాన్ని శ్రీనివాస్‌కు అంద జేశారు.



## ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్రస్థాయి శిక్షణ




**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** వృత్తి విద్య కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (క్షేత్రస్థాయి శిక్షణ) ఎంతో ఉపయోగకరమని ఓజేటి జిల్లా కమిటీ సభ్యులు రాంప్రసాద్, ఎంఏఎస్ శ్రీనివాస్ అన్నారు. శ్రీకాకుళం నగర శివారులోని రంగా ఆటోమొబైల్స్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) విద్యార్థులకు జరుగుతున్న క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ప్రిన్సిపాల్ గణపతి వెంకటేశ్వరరావు సూచనల మేరకు ఎం.అండ్ ఏటీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధ్యాపకులు శ్రీని వాసరావు, ధనుంజయ్ తెలిపారు. డిసెంబర్ 31 వరకూ జిల్లాలో ఓజేటీ కార్య క్రమం ఉంటుందని జిల్లా కమిటీ సభ్యులు రాంప్రసాద్, శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కానిస్టేబుల్స్ శిక్షణను ప్రారంభించండి

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** రాష్ట్ర పోలీస్ శాఖలో ఎంపికైన కానిస్టేబుళ్ల శిక్షణను తక్షణమే ప్రారంభించాలనే అఖిల భారత యువజన సమాఖ్య శ్రీకాకుళం జిల్లా సమితి విజ్ఞప్తి చేసింది. సోమవారం జిల్లా గ్రీవెన్స్ సెల్‌లో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలో 2022 నవంబరులో విడుదలైన కానిస్టేబుల్ పోస్టుల నోటిఫికేషన్ ప్రకారం, ప్రిలిమ్స్, ఫిజికల్ టెస్టులు, మెయిన్స్, మెడికల్ పరీక్షల వంటి అన్ని దశలు పూర్తి అయ్యాయన్నారు. సుమారు 6,100 మంది యువత ఈ నియామక ప్రక్రియలో ఎంపికయ్యారన్నారు. ఇప్పటికీ శిక్షణ తరగతులు ప్రారంభం కాలేదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఐవైఎఫ్ టౌన్ కన్వీనర్ వై.వేణు, ఏఐవైఎఫ్ నాయకులు శ్యామ్, అన్నాజీ ఉన్నారు.

## రహదారి భద్రతకు క్రమశిక్షణే పునాది

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** వాహనదారులలో క్రమశిక్షణ లోపించడం ప్రమాదాలకు ప్రధాన కారణమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఎం.హరిబాబు పేర్కొన్నారు. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో స్థానిక న్యాయ సేవాసదన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మోటారు వాహనాల చట్టం-1988పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాహన పత్రాలు, లైసెన్స్ లేనిదే వాహనం నడపరాదని, వాహనాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్‌ను కలిగి ఉండాలన్నారు. వాహనాలకి ఇన్సూరెన్స్ ఉండ డం వలన రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కోర్టు కేసుల పరిష్కారం త్వరిత గతిన జరుగుతుందని, ప్రయాణించేటప్పుడు సురక్షితంగా ఉండాలని, ఏమాత్రం భావోద్వేగాలకు గురి కాకుండా నియంత్రణ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎ.విజయ సారధి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంగాధర్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె. ఆఫీసు, జి.ఇందిరా ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ డిప్యూటీ మేనేజర్ పి. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ మీరా యువ భారత్ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) మైదానంలో క్లస్టర్ లెవల్ స్పోర్ట్స్ మీట్ రన్నింగ్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను జూనియర్ కాలేజ్ ప్రిన్స్ పాల్ జి.వేంకటేశ్వరరావు, ఆర్ట్స్ కళాశాల పీఈటీ జ్యోతి కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి, ప్రతిభావంతులైన యువ క్రీడా కారులను గుర్తించడానికి ప్రభుత్వాలు, క్రీడా సంస్థలు ఈ పోటీలను నిర్వహిస్తున్నాయన్నారు. మేరా యువ భారత్ జాతీయ యువ కార్యకర్త అరుగుల దిలీప్ కుమార్ మాట్లాడుతూ క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీటులో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో నిర్వహించ బడే క్రీడా



పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.దిలీప్ కుమార్, మేరాయువ భారత్ వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.






## మొక్కలు నాటి సంరక్షించాలి

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశంలో ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత స్వీకరించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పోలినాయుడు పిలుపునిచ్చారు. మన ఊరు, మన బాధ్యతలో భాగంగా శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ఆవరణలో మానవతా స్వచ్ఛంద సంస్థ.. లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో, జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పొన్నాడ రవి కుమార్‌తో కలసి మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై పోలినాయుడు, ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పొన్నాడ రవి కుమార్, మానవతా సంస్థ చైర్మన్ ఆచార్య డి. విష్ణుమూర్తి, అధ్యక్షులు బరాటం లక్ష్మణ రావు మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్ రోజు రోజుకీ పెరుగుతున్న కారణంగా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలతో పాటు ప్రజల భాగస్వామ్యంగా ఉండాలన్నారు. ఇందులో స్వచ్ఛంద సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. గ్రీన్ శ్రీకాకుళంగా మార్చటంలో భాగమవ్వాలని పొన్నాడ రవి కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెంట్రల్ కార్యదర్శి టెక్కం రామ్ గోపాల్, కోశాధికారి బరాటం కృష్ణ చైతన్య, సీనియర్ సభ్యులు నారా ఈశ్వరరావు, పొడుగు చరణ్, సభ్యులు చౌదరి శ్రీనివాస రావు, పైడి ప్రదీప్, రామం, మానవత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి పి.నాగరాజు, సభ్యులు భౌతిక శాస్త్ర అధ్యాపకులు డా.నరేష్ కుమార్, మీడియా సెల్ అధ్యక్షులు ఎస్.జోగినాయుడు, యురవే అధ్యక్షురాలు తంగి ఎర్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దత్తతపై అవగాహన కరపత్రం విడుదల

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** పిల్లలను చట్ట బద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో జాతీయ దత్తత అవగాహన మాసోత్స వాలు సందర్భంగా కరపత్రాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన దత్తత కోరు తల్లిదండ్రులు మిషన్ వాత్సల్య వెబ్సైట్లో దరఖాస్తు చేసుకుంటే పిల్లలను చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలి పారు. జిల్లా మహిళా శిశు సంక్షేమం, సాధికారత అధికారిని ఐ.విమల మాట్లా డుతూ పిల్లల దత్తత కొరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న www.missionvataslya.wcd.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, కేంద్ర దత్తత వనరుల ప్రాధికారత సంస్థ(కారా), న్యూఢిల్లీ వారి నిబం ధన ప్రకారం సులభంగా దత్తత తీసుకోవచ్చన్నారు. దివ్యాంగ పిల్లలను కూడా దత్తత తీసుకొని వారికి కుటుంబ ఆప్యాయత, అనురాగాలు కల్పించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల రక్షణ అధికారి కెవి రమణ, బాలల రక్షణ అధికారి ఐ. లక్ష్మినాయుడు, శిశు గృహ మేనేజర్ కే. నరేష్, సోషల్ వర్కర్ పి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





## కబడ్డీ క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందన

**శ్రీకాకుళం,నవంబరు10(వార్త):** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులను ఎమ్మెల్యే గొండు శంకర్ అభినందించారు. స్థానిక విశాఖ ఏ కోలనీ టీడీపీ కార్యాలయంలో కబడ్డీ పోటీల్లో గెలిచిన క్రీడాకారులు శాసనసభ్యులు గొండు శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ కడప జిల్లా, పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సిక్కోలు క్రీడా కారులు సత్తా చాటి, శ్రీకాకుళం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారన్నారు. క్రీడాకారులతో పాటు, శిక్షకులు డి.శ్యామ్, కాంతా రావు, ఝాన్సీలకు, జిల్లా కబడ్డీ సంఘ ప్రతినిధులను ప్రశంసించారు.

## సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పంపిణీ

**పాతపట్నం, నవంబరు 10(వార్త):** బోరుభద్ర గ్రామానికి చెందిన ఇసాయి చిట్టమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించడంతో పాటు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40,600 మంజూరు చేయించారు. ఈ నగదు చెక్కును ఎమ్మెల్యే.. బాధితురాలికి సోమవారం పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా నిధులు అందిస్తున్నామని తెలిపారు.



## నీలకంఠేశ్వరుని దర్శించుకున్న ఎంజీఆర్



**పాతపట్నం, నవంబరు 10(వార్త):** పాత పట్నంలోని నీలకంఠేశ్వర స్వామిని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాల్లో జరిగిన అన్నప్రసాద కార్యక్రమానికి రూ.20వేలు అందజేశారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం ఆధ్యాత్మికతకు ప్రతీక అని తెలిపారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546